విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 20 జులై 2025 8 పేజీలు

ఎరుపెక్కిన అమలాపురం

◆డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సీపీఐ మహాసభలు ప్రారంభం
◆కార్మిక, కర్షక, శ్రామిక మహిళలతో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర - అమలాపురం : ఎర్రజెండాలతో కోనసీమ ఎరుపెక్కింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలు ఈనెల 19,20,21 తేదీల్లో అమలాపురంలో నిర్వహించనున్నారు. మహాసభల సందర్భంగా తొలిరోజైన శనివారం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన కార్మిక, కర్షక, శ్రామిక మహిళలు, సీపీఐ ప్రజాసంఘాల నేతలు ఎర్రజెండాలు చేతబూని ప్రదర్శన నిర్వహించారు. ఈదరపల్లి వంతెన వద్ద ప్రారంభమైన ప్రదర్శన బస్టాండ్, చిన్న వంతెన, కలశం సెంటర్, బుద్ధ విహార సెంటర్, చందనా

బ్రదర్స్, మున్సిపల్ కార్యాలయం మీదుగా గడియార స్తంభం సెంటరుకు చేరింది. ర్యాలీలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగ ప్రభాకర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు, రాజేంద్రప్రసాద్, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు, కార్యదర్శి ఊటాల వెంకటేష్, వందలాది ఆటో కార్మికులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి

ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాను రాష్ట్రంలోనే స్వచ్ఛ ఏలూరుగా ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులోని చెత్త నుండి సంపద సృష్టి కేంద్రంలో శనివారం స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర..కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతామని, సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంపూర్ణ పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా ప్రజలు అది చేతల్లో చూపినప్పుడే సాధ్యమవుతుందన్నారు. స్వచ్ఛ ఏలూరు జిల్లాను రూపొందించడానికి, ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం పూర్తి స్థాయిలో అమలు ▶మిగతా 2లో..

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్

విశాలాంధ్ర - కాకినాడ : ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదం నుంచి సమాజాన్ని తప్పించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండ్యన్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కాకినాడ ఆనంద భారతి గ్రౌండ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ట్రైనీ కలెక్టర్ మానీషా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ, ప్లాస్టిక్ పొల్యూషన్ కారణంగా జరిగే దుష్ప్రభావాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను, పట్టణ మహిళలు వేసిన రంగోలిలను జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్, ఎమ్మెల్సీ, ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. ఈ ▶మిగతా 2లో..

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-భీమవరం: విద్యార్థులకు చిన్న నాటి నుండే పర్యావరణంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించడం ద్వారా, ప్లాస్టిక్‌ను సమర్థవంతంగా నిరోధించవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన'పై తణుకు జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి ప్రతీ నెలా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రతినెల ఒక థీమ్ తో నిర్వహిస్తున్నామని, ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనలో, పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ▶మిగతా 2లో..

'స్మార్ట్' భారం!

- మీటర్లు బిగిస్తే పగలగొట్టండి
- విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఉద్యమిస్తాం
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

విశాలాంధ్ర - కుక్కునూరు: వైసీపీ విధానాలనే కూటమి ప్రభుత్వం అవలంభిస్తూ ప్రజలపై "స్మార్ట్"గా భారం మోపుతుందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం కుక్కునూరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యవర్గ సభ్యులు సోమరాజు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కృష్ణచైతన్య, వెంకటేశ్వరరావు ▶మిగతా 2లో..

కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజానగరం : రైతులకు సక్రమంగా అందించాల్సిన ఎరువులపై ఎవరైనా కృత్రిమంగా ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని తోకాడ, భూపాలపట్నం గ్రామాల్లోని సహకార సంఘాలలోని ఎరువుల కేంద్రాలను కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా ఆయా కేంద్రాల్లో రికార్డులు ▶మిగతా 2లో..

సచివాలయ ఉద్యోగుల బదిలీల సందడి

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో సచివాలయా లలో పనిచేస్తున్న 80 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు,వీరి స్థానంలో కొత్తవారు చేరారు. బదిలీల హడావుడితో మండల పరిషత్ కార్యాలయం సందడిగా ఉంది. పంచాయతీ సెక్రటరీలు5గురు, డిజిటల్ అసిస్టెంట్లు10

మంది,వెల్ఫేర్ అసిస్టెంట్లు 15 మంది,గ్రామ సర్వేయర్లు4గురు,వ్యవసాయ ఉద్యాన శాఖల అసిస్టెంట్లు12 మంది,గ్రామ పోలీసులు10 మంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 8 మంది,ఏఎన్ఎంలు నలుగురు,వెటర్నరీ అసిస్టెంట్లు10 మంది ఇతర మండలాల నుంచి లింగపాలెం మండలానికి బదిలీపై వచ్చారు. ఇంతకుముందు లింగపాలెం మండలంలో పనిచేస్తున్న వీరంతా ఇతర మండలాలకు బదిలీ అయ్యారు.సచివాలయా లలో అన్ని పోస్టులు భర్తీ అయ్యాయని ఎటువంటి ఖాళీలు లేవని లింగపాలెం మండల ఎంపీడీవో వాణి తెలిపారు.

వైసీపీ నాయకుని సోదరుడి మృతి

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల వైసీపీ మాజీ అధ్యక్షులు కొఠారు మోహన్ సోదరుడు, లింగపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతి సోదరి భర్త టి.సి.హెచ్.ఆర్ పాలెంకు చెందిన కొఠారు రవిబాబు(50) గుండెపోటుతో మృతి చెందారు.రెండు రోజుల క్రితం ఈయన గుండెపోటుకు గురవ్వగా విజయవాడలోని

ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం చేర్పించారు. వైద్యం చేస్తుండగా శనివారం మృతి చెందారు. ఈయన మృతి పట్ల ప్రతి ఒక్కరూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్, వైసీపీ, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజలు రవిబాబు పార్ధీవ దేహానికి నివాళు లర్పించారు. ఈయనకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తె అమెరికాలో ఉన్నారు. ఈమె వచ్చాక అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల వీరి తండ్రి సూర్యనారాయణ మృతి చెందారు.ఈ కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు విషాదంలో ఉన్నారు.

అవగాహన ఉండాలి (1వ పేజీ తరువాయి)

టి.రామ్ కుమార్, తహసీల్దార్ డి.వి.ఎస్.ఎస్ అశోక్ వర్మ, ఎంపీడీవో లోహిత్ సాగర్, ఉప విద్యాశాఖ అధికారి డి.మురళి సత్యనారాయణ, ఎంఈఓ జీబీవీ ప్రసాద్, పాఠశాల హెచ్ఎం కె.పద్మావతి, ఎస్ఎంసి చైర్మన్ ఎం.వెంకటలక్ష్మి, స్థానిక నాయకులు తాతిపూడి మారుతి రావు, కలగర వెంకటకృష్ణ, ఒంటెద్దు రాజా, చీరల జగన్, పరిమి వెంకన్న బాబు,బసవ రామకృష్ణ, మంతిరావు బాబు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రథమస్థానంలో నిలపాలి (1వ పేజీ తరువాయి)

సంకల్పం ముందుగా ప్రతీ ఇంటినుండి మొదలవ్వాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ చేబ్రోలు గ్రామం జాతీయ స్థాయిలో ఉత్తమ పారిశుద్ధ్య గ్రామంగా అవార్డు అందుకోవడం అభినందించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ, పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మి సునీత, ఉప సర్పంచ్ దుర్గా భవాని,ప్రభృతులు పాల్గొన్నారు.

జాగృతి యూనిట్ సభ్యులకు దిశానిర్దేశం

విశాలాంధ్ర - నరసాపురం: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రవేశపెట్టిన "జాగృతి" పథకం (న్యాయ అవగాహన గ్రామీణ స్థాయిలో సమాచార, పారదర్శకత కార్యక్రమం). ఈ పథకం ద్వారా, సమాజం లోని బలహీన వర్గాలకు న్యాయపరమైన అవగాహన కల్పించడం, పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా భావించాలని, జాగృతి యూనిట్ సభ్యులకు శనివారం 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి, చైర్ పర్సన్ ఎ. వాసంతి అధ్యక్షతన 'దిశానిర్దేశ కార్యక్రమం' నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అన్ని శాఖల నుంచి అధికారులను సమన్వయ పరుచుకుంటూ అట్టడుగున వున్న ప్రజల వరకూ న్యాయ సేవలు, న్యాయ సేవా పథకాలు, అందేలా చర్యలు తీసుకోవడమే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన "జాగృతి" పథకం ముఖ్యోద్దేశమన్నారు.

కార్యక్రమంలో న్యాయమూర్తులు జి. గంగరాజు, ఆర్. వరలక్ష్మి, ఎస్. రాజ్యలక్ష్మి, జాగృతి టీం సభ్యులు ఆర్.డి.వో దాసిరాజు, పట్టణ సి.ఐ యాదగిరి, ప్యానల్ న్యాయవాదులు శిరీష, ఆనంద్ బాబు, రైల్వే స్టేషన్ ఇన్‌చార్జి మేనేజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సృష్టిస్తే చర్యలు (1వ పేజీ తరువాయి)

పరిశీలించారు. రైతులను స్వయంగా కలుసుకొని ఎకరానికి ఎన్ని బస్తాల ఎరువులు వినియోగిస్తున్నారు అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అధికారులకు, సిబ్బందికి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రికార్డుల నిర్వహణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా నుండి ఇతర జిల్లాలకు ఎరువులు తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువుల వాస్తవ అవసరాల మేరకు సరఫరా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమంగా ఎరువుల కొరత సృష్టించే దుష్ప్రయత్నాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు కేటాయించిన ఎరువుల సరఫరా విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 50 శాతం ప్రభుత్వ రంగం, 50 శాతం ప్రైవేటు రంగం ద్వారా పంపిణీ జరగాలన్న విషయాన్ని స్పష్టం చేశారు. ఇప్పటికే నాట్లు వేసిన పంటలకు అవసరమైన ఎరువుల సరఫరా పూర్తిగా జరిగిందా అనే అంశాన్ని కూడా సమీక్షించాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ డి. ప్రతాప్, తహశీల్దార్ జి.అనంత లక్ష్మీ, సత్యవతి దేవి, వివిధ శాఖల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌భారం (1వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని తక్షణమే ఆపకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు,ట్రూ అప్ చార్జీలు, ఇంధనపు సర్దుబాటు తదితర చార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సిబ్బంది ఇళ్లకు వచ్చి స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టాలన్నారు.జగన్ ప్రభుత్వంలో అదానీ నుంచి ముడుపులు తీసుకుని 25 ఏళ్ల ఒప్పందంతో ప్రజలపై రూ.1500 కోట్ల భారాన్ని మోపారని విమర్శించారు.స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలను మోసగించింద న్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయాల ముట్టడి చేస్తున్నట్టు తెలిపారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఒంగోలు పట్టణంలో ఆగస్టు 23,24,25 తేదీల్లో జరిగే పార్టీ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య కోరారు. చింతపూడిలో జరిగిన జిల్లా మహాసభలకు మండలం నుంచి తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో సీపీఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము, సీపీఐ మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కూరాకుల బాబురావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయితా సురేష్ బాబు, మండల కార్యవర్గ సభ్యులు మైసాక్షి వెంకటాచారి, గిరిజన సంఘం నాయకులు వరసా పాపారావు, సోడే నగేష్, పల్లాల భిక్షం, కంగాల ఎర్రయ్య, సోడే రాంబాబు, మడకం ఉంగా, కంగాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కృషి చేయాలి (1వ పేజీ తరువాయి)

సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకుని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిషేధం అనేది ఒక రోజులోనే సాధించలేమని..నిత్య జీవితంలో మార్పులు చేసుకోవడం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్తిగా సాధించవచ్చని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు.

విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి, రంగోలిలో పాల్గొన్న మహిళలను, ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, కలెక్టర్ షణ్మోహన్ ఎమ్మెల్సీ పద్మశ్రీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేపీ సుధాకర్, మెప్మా పీడీ బి. ప్రియంవద, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జె. నరసింహ నాయక్, ఎంహెచ్ఓ డాక్టర్ కె. పృథ్వీచరణ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు: భారతదేశంలో బ్యాంకుల జాతీయీకరణ 56వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఏలూరు నగరంలో జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా

కార్యక్రమాలు నిర్వహిం చారు. ఏలూరులోని పరివర్తన్ స్పెషల్ స్కూల్‌లో సామాజిక గుర్తింపు కార్యక్రమాల్ని నిర్వహించారు. విద్యార్థులకు పెన్,పెన్సిల్, షార్పెనర్, ఎరేజర్ మొదలైన స్టేషనరీల పంపిణీ, పాఠశాలలోని విద్యార్థులందరికీ బ్రేక్ ఫాస్ట్ అందించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విగ్రహా నికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షులు దుగ్గిరాల శ్రీనివాస్ మోహన్, యూనియన్ బ్యాంక్ ఏలూరు జిల్లా రీజనల్ సెక్రటరీ ఎన్.లక్ష్మణరావు, యూనియన్ బ్యాంక్ నాయకులు సాయి కుమార్, చంద్రశేఖర్ బ్యాంక్ ఆఫ్ బరోడా నాయకులు శ్రీని వాస్, బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు సుబ్రహ్మణ్యం వీరితోపాటు మొత్తం 30 మందికి పైగా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

మొండలీజ్ కంపెనీ ఆప్రో సంస్థ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు : కోకో గింజలను కొనుగోలు చేసే మొండలీజ్ కంపెనీ ఆప్రో సంస్థ ద్వారా సమాజంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు కంపెనీ మేనేజర్ సిహెచ్ చిన్నబాబు పేర్కొన్నారు.

శనివారం పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలోని సచివాలయంలో గుడ్ సమా రిటన్ క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మొండలేజ్ కంపెనీ మేనేజర్ చినబాబు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అవసర మైన సేవా కార్యక్రమాలను అందించడంలో తమ కంపెనీ ముందుంటుందన్నారు. దీనిలో భాగంగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్రో ప్రాజెక్ట్ మేనేజర్ పి.విజయ్ ప్రసాద్, డాక్టర్ చంద్ర, గుడ్ సమా రిటన్ ఆసుపత్రి పిఆర్ఓ వినీల్, గ్రామస్తులు సొంగ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమవరం ఆర్కెస్ట్రా యూనియన్ వార్షికోత్సవం

విశాలాంధ్ర- భీమవరం : ఆర్కెస్ట్రా కళాకారుల యూనియన్ 16వ వార్షికోత్సవం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద గల మ్యాజిక్ స్టూడియోలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు చనమేల చంద్రశేఖర్, భీమవరం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వీర్రాజు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన

చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అలసిన మనసును ఆహ్లాదపరిచే కళాకారులను గౌరవించడం తమ అదృష్టమన్నారు. యూనియన్ లోని కొంతమంది పేదకళాకారులకు సింగర్ రమ్య 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కళాకా రులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్య క్షులు మోహన్, అధ్యక్షులు చక్రవర్తి, సెక్రటరీ ఆనంద్, గవ ర్నింగ్ బాడీ, డిస్పెనరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, గాయనీ గాయ కులు, కీబోర్డ్, రిథం, జాజ్, తబలా కళాకారులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో నాబార్డు అగ్రస్థానం

విశాలాంధ్ర-ఏలూరు: గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించుటలో నాబార్డు అగ్ర గామిగా ఉందని ఉంగుటూరు శాసన సభ్యులు పచ్చమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ పరిధిలో మార్కెట్ స్థలంలో నాబార్డు వారి సహకారంతో చైతన్య యువజన సంఘం వారిచే నిర్మించిన షెడ్స్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు ప్రజలకు ఉపయోగ పడతాయన్నారు.గ్రామంలో ఉన్న ఇతర సమస్యలు కూడా పరిష్కారం లభిస్తుందని, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాబార్డ్ డి.డి.ఎం.అనిల్ కాంత్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి నాబార్డు లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, ఎంపీడీఓ, తహసీల్దార్, సెక్రటరీ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి రవికుమార్ కృషి అభినందనీయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రమోషన్‌తో వెళుతున్న కన్నాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్ ను గ్రామస్తులు, సర్పంచ్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. మండలంలో కన్నాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎల్.రవికుమార్‌కు పోలవరం మండల డిప్యూటీ ఎంపీడీవోగా ప్రమోషన్ రావడంతో వీడ్కోలు అభినందన సభ కన్నాపురం గ్రామంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా రవికుమార్ తన విధులను సక్రమంగా నిర్వర్తించారని, గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య, పరిశుభ్రతకు, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయనకు డిప్యూటీ ఎంపీడీవో గా ప్రమోషన్ రావడం సంతోషకరంగా ఉందని అన్నారు. రవికుమార్ మాట్లాడుతూ నాయకులు, గ్రామస్తులు, ఉన్నత అధికారులు ఎంతో సహాయ సహకారాలు అందించే వారని, అందరూ సహకరించడం పట్ల గ్రామాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల పద్మావతి, ఎంపీడీవో కిరణ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్, సూపరింటెంట్ శ్రీనివాస్, స్వామి, పరింపూడి పంచాయతీ కార్యదర్శి సురేష్, మండలంలో ఉన్న పలు పంచాయతీల కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ అవేర్నెస్ క్యాంపు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు వాకర్స్ అసోసియేషన్, ఉషోదయ మహిళ వాకర్స్, మోగల్లు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలకోడేరు శివారు పెద లోగిల్లు గోస్తని గుడి వద్ద మధ్యాహ్నం రెండు గంటల నుండి ఉచిత హెల్త్ అవేర్నెస్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు గాదిరాజు కృష్ణంరాజు (హేచరీ బాబు) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో వర్మ హాస్పిటల్, ఇంపీరియల్ హాస్పిటల్ భీమవరం, లలిత హాస్పిటల్, నరసాపురంకు చెందిన డాక్టర్లు పాల్గొన్నట్లు అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలని డిఎల్‌డిఓ ఎం. రాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో శనివారం చెత్త నిర్వహణ ప్లాస్టిక్ నిషేధంపై కార్యక్రమాన్ని ఎంపీడీవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో ఉన్న ప్రతి దుకాణం వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా, పంచాయతీ ద్వారా వచ్చే ట్రాక్టర్లలోనే చెత్తను వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పలు సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, పంచాయతీ కార్యదర్శి సురేష్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్, సూపరింటెంట్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ సురేష్, ఎంఈఓ సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆగస్టు 19న తణుకులో ప్రదర్శన విజయవంతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: ఆగస్టు 19,20 తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27 వ జిల్లా మహాసభల సందర్భంగా 19 న తణుకు పట్టణంలో జరుగనున్న ప్రజాప్రదర్శన, బహిరంగ సభలకు అధిక సంఖ్యలో సీపీఐ,ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లిగూడెం కపర్ది భవన్‌లో జరిగిన సీపీఐ తాడేపల్లిగూడెం మండల సమితి విస్తృత సమావేశంలో భీమారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీపీఐ జిల్లా మహాసభల సందర్భంగా ఆగస్టు 9న తణుకులో జరిగే ప్రజాప్రదర్శన,బహిరంగ సభ, 20న జరిగే ప్రతినిధుల సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్టు తెలిపారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. సీపీఐ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి మూడేళ్ళకు ఒకసారి జరిగే పార్టీ మహాసభల విజయవంతానికి అందరూ సహకరించాలని భీమారావు కోరారు.

సీపీఐ మండల సమితి సభ్యురాలు చుండ్రు భగవద్గీత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాంప్రసాద్, పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ, డి.వెంక ట్రాజు, డి.ఏడుకొండలు, డి. చంద్రరావు, యు.యోగేంద్ర, యు. నాగలక్ష్మి, చంద్రరావు, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కష్టాలు తప్పవా...!

వేధిస్తున్న విద్యుత్ లోవోల్టేజీ

విశాలాంధ్ర - నరసాపురం: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యుత్ నిరంత రాయగా ఉన్నా కొన్ని ప్రాంతాలలో మాత్రం కరెంటు కష్టాలు తప్పడం లేదు. నరసాపురం మున్సిపాలిటీ పరిధి 25వ వార్డులో (ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వెనుక) గంటలమ్మ ఆలయం ప్రాంతంలో గత కొంత కాలంగా పగలు, రాత్రి తేడా లేకుండా లోవోల్టేజి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆ శాఖాధికారులకు వినతులు ఇచ్చిన సందర్భంలో అధికారులు వేములదీవి కెనాల్ కాలువ గట్టు వరకు త్రీ ఫేజ్ లైన్ కు అనుసంధానం చేసి చేతులు దులిపేసు కున్నారు. దీంతో ప్రజలకు సమస్య తీరలేదు. అసలే ఎండలు మండిపోవ డంతో చిన్న పిల్లలతో మరింత ఇబ్బందులు పడుతున్నా మని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం కరెంట్ ఉన్నా అంధకారమే అలముకుంటుం దని ప్రజలు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యం ఇక్కట్లు : తమ ప్రాంతంలో నిత్యం విద్యుత్ ఇక్కట్లు తప్పడం లేదని, లోవోల్టేజీ సమస్యతో నరకం చూస్తున్నామని వాపోతు న్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో మరింత ఇబ్బందికరంగా మారింది. అధికారులు స్పందించి రుస్తుంబాద వేముల దీవి కెనాల్ రోడ్ గంటలమ్మ ఆలయం ప్రాంతంలో త్రీ ఫేజ్ లైన్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

జాగృతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర -భీమవరం: అట్టడుగు ప్రజలకు కూడా న్యాయ సేవలు, పథకాలు అందేలా చర్యలు తీసుకోవడమే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన "జాగృతి" పథకం ముఖ్యోద్దేశమని 1వ అదనపు సివిల్ జడ్జి పి.హనీషా అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జాగృతి కార్యక్రమంపై పలు ప్రభుత్వ విభాగాల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జాగృతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ప్రజలతో సమావేశాలు నిర్వహించి చైతన్యపరచాలని, సమావేశాల్లో జాగృతి టీం సభ్యులు భాగస్వామ్యం కావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జాగృతి సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు కె.జ్యోతి, పి.అంబేద్కర్, వన్ టౌన్ సిఐ ఎం.నాగరాజు, టౌన్ స్టేషన్ మేనేజర్ కె.శ్రీనివాస్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ పి.సతీష్ కుమార్, హెడ్ పోస్టాఫీస్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎస్.వి.భాస్కర్ రాజు, మండల ప్రజా పరిషత్ ఏఓ ఎన్.రమేష్ నాయుడు, పారా లీగల్ వలంటీర్లు వి.శ్రీలక్ష్మీ, కె.చంద్రరావు, ఎస్.సత్య నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణంరాజు స్ఫూర్తితో విద్యార్థులు ముందుకెళ్లాలి

విశాలాంధ్ర -భీమవరం: సాగి రామకృష్ణంరాజు స్ఫూర్తితో విద్యార్థులు ముందుకెళ్లాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు సాగి రామకృష్ణంరాజు 92వ జయంతిని పురస్కరించుకొని శనివారం కళాశాల యాజమాన్యం చినఅమిరం గ్రామ పంచాయతీకి రెండు చెత్త సేకరణ ఆటోలను కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగి రామకృష్ణంరాజు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్‌గా సేవలందించి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా మెటల్ కింగ్ అవార్డు పొందారని కొనియాడారు. ఆయన స్థాపించిన కళాశాల విద్యా ప్రగతికే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. తొలుత సాగి రామకృష్ణంరాజు విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి విద్యార్థులను వివరాలడిగి అభినందించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, కలెక్టర్ చదలవాడ నాగరాణి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సాగి నిశాంత్ వర్మ, ఉపాధ్యక్షులు ఎస్.వి. రంగరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి, ఎంపీడీఓ ఎం.గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. కిషోర్

విశాలాంధ్ర-ఏలూరు: విద్యుత్తు మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి,విద్యుత్తు సంస్థలోనే ప్రత్యా మ్నాయ ఉపాధి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవనంలో విద్యుత్తు మీటర్ రీడర్స్ 21వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం పోస్టర్స్‌ను ఆ యూనియన్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషోర్, విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు పి. ప్రకాష్, శంకర్ అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకొస్తున్న నేపథ్యంలో, మీటర్ రీడర్స్ కు ఉపాధి పోయే ప్రమాదం ఉన్నదన్నారు. మీటర్ రీడర్స్‌కు విద్యుత్ శాఖలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి ఆదుకోవాలన్నారు. విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్తు మీటర్ రీడర్స్ విద్యార్హతను బట్టి (టెక్నికల్, నాన్ టెక్నికల్) షిఫ్ట్ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా, మిగిలిన వారికి వాచ్మెన్,అటెండర్ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్ క్రో అకౌంట్‌ను తక్షణమే ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మీటర్ రీడర్స్ కాంట్రాక్టర్లతో, విద్యుత్ శాఖ అధికారులతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా రన్నారు. విద్యుత్తు మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని 21 తేదీన విజయవాడ విద్యుత్ సౌధ వద్ద మహా ధర్నా జరుగుతుందని తెలిపారు. చలో విజయవాడ కార్యక్రమానికి జిల్లాలోని విద్యుత్తు మీటర్ రీడర్లంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బి.జగన్నాధరావు, విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు పి. ప్రకాష్, శంకర్ అప్పారావు, మల్లేశ్వరరావు, లక్ష్మణరావు, సూరిబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉప కారాగారం తనిఖీ

విశాలాంధ్ర – నరసాపురం: నరసాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి శనివారం స్థానిక ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. జైలులో ముద్దాయిలకు సంబంధిత పోలీస్ వారి నుండి తదుపరి వాయిదాలు తెలుస్తున్నది లేనిదీ, ఉచిత న్యాయ సలహాదారుల పనితీరును,

ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుల పనితీరును సబ్ జైల్ అధికారిని అడిగి తెలుసు కున్నారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయి లకు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప కారాగారం పర్య వేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ డి.చాముండేశ్వరి, జైల్ విజిటింగ్ లాయర్, వెంకటేశ్వర రావు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర – గణపవరం: ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని గణపవరం డిప్యూటీ ఎంపీడీవో పల్లి వెంకట సత్యనారాయణ అన్నారు. శనివారం గణపవరం గ్రామపంచా యతీ వద్ద 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో

భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, తోట శ్రీను, కుచంపూడి సురేంద్ర కుమార్ రాజు, పంచాయతీ కార్యదర్శి దార్ల శివ రామ ప్రసాద్, ఇతర కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పథకాలు రాష్ట్రాభివృద్ధికి పునాదులు

విశాలాంధ్ర – నరసాపురం: సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన పథకాలు రాష్ట్రాభివృద్ధి కి పునాదులని శాసన మండలి మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ అఫైర్స్ అడ్వైజర్ ఎం ఏ షరీఫ్ అన్నారు. నరసాపురం మండలం చామకూరి పాలెంలో టీడీపీ

మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రజోపయోగ పథకాల గురించి వివరించారు. పేదలకు సంక్షేమం, మహిళలకు ఆర్థిక స్థిరత్వం, యువతకు అవకాశాలు కల్పించేలా పథకాలు చేపట్టారన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు మాట్లాడుతూ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి లోకేష్ చేస్తున్న కృషి, ఐటీ రంగం, నూతన పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నూతన అవకాశాలను కలిగిస్తున్న విధానాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, గుబ్బల సత్య హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర – ఆగిరిపల్లి: ఆగిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ప్లాస్టిక్ పై కిరాణ షాపులకు, హోటళ్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి

అధికారి భార్గవి, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆనందబాబు, సర్పంచ్ చవటపల్లి లక్ష్మీ విక్టర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా పశ్చిమను తీర్చిదిద్దాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర –భీమవరం: జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం భీమవరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్ట ణంలో మావుళ్ళమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన సభలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గత 6 నెలలుగా పశ్చిమ గోదావరి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే హాని గురించి, ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేం దుకు అందరి సహకారం కావాలన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, నీటి బాటిల్ కవర్లు వాడకం చాలా ప్రమాదకరమని వాటిని వినియోగించటం వలన రోగాలను మనమే కొని తెచ్చుకుంటున్నామని అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై మున్సిపల్ అధికారులు సచివాలయాల సిబ్బంది ప్రతిరోజు

అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భీమవరం మావుళ్ళమ్మ గుడి సమీపంలో కొన్ని షాపులు, పండ్ల దుకాణాలను జాయింట్ కలెక్టర్ సందర్శించి షాపుల యజమానులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. పట్టణంలో బస్టాండు, కేశవరావు హై స్కూల్ ప్రాంతాల్లో పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయుటకు జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు పరిశీలిం చారు. ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ వెంట భీమవరం ఆర్డీఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ ఎం.త్రినాథరావు, తహసీల్దార్ రావి రాంబాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కంతేటి వెంకటరాజు, మావుళ్ళమ్మ టెంపుల్ కార్య నిర్వహణ అధికారి, వర్తక సంఘాల సభ్యులు, షాపుల యజమానులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భానుప్రకాష్పై చర్యలు తీసుకోండి

వైసీపీ మహిళా విభాగం డిమాండ్

విశాలాంధ్ర ప్రతినిధి – ఏలూరు : నగరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ పార్టీ మాజీ మంత్రి ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై టిడిపి అధిష్టానం చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కేసరి సరిత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, ఏలూరు వైసిపి మహిళా అధ్యక్షురాలు జుజ్జువరపు విజయ నిర్మల, కార్పొరేటర్ తుమరాడ స్రవంతి డిమాండ్ చేశారు. శనివారం ఏలూరులోని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత రక్షణ, గౌరవం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి నేత రోజాపై నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ అసభ్యకర

పదజాల వినియోగించి దూషించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి భాను ప్రకాష్ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సినీ రంగానికే చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం సాటి నటిపై జరిగిన దూషణను ఖండించకపోవడం రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి భద్రత ఉందో అర్థం అవుతుందని విమర్శించారు. ఇటీవల కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారికపై లేనిపోని విమర్శలు చేసిన టిడిపి నేతలు ప్రస్తుతం రోజాపై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర – గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ కమతం

ఓంకార్నాథ్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి వెనుక, ముందు భాగంలో మొక్కలను తొలగించి లోపల అంతా, శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఏ వ్యాధులు దరి చేరవని, ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చని చెప్పారు. అనంతరం స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు పబ్లిక్, ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎంలు ఎంత అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినవి.

కాలా అప్పారావు S/o.నర్సింహులు, డోర్నెం. 4–96/2, రామాలయం వద్ద, తుమ్మల గుంటపాలెం, గొల్లకోడేరు (గ్రా), పాలకోడేరు (మం), ప॥గో॥జిల్లా.,నా యొక్క ఒరిజినల్ రిజిస్టర్ లింక్ డాక్యుమెంట్ **504/1984 of BK-1** ను ఒక కవరులో పెట్టుకుని జిరాక్స్ తీయు నిమిత్తం ది. 03.07.2025 వ తేదిన ఉదయం 10 గం॥లకు మా ఇంటి నుంచి పాలకోడేరు గ్రామం వెళ్ళుచుండగా నా యొక్క ఒరిజినల్ రిజిష్టర్ లింక్ డాక్యుమెంట్ పోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన చిరునామాకు అందజేయగలరు.

హామీల అమలుకు ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర – కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్రం కష్టాల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నదని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో తారక రామా నగర్ ఏకలవ్య ఎరుకుల సంఘం కమిటీ హాలు వద్ద నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గుమ్మడి సంధ్యా రాణికి నియోజక

వర్గంలో ఉన్న నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఇళ్లకు వెళ్లి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఎస్టీలంతా బాగా చదువుకోవాలని కోరారు. అనంతరం ప్రజల వద్ద నుండి వినతులను ఆమె స్వీకరించారు. ముందుగా ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, ఆప్కాబ్ చైర్మన్, జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారెపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ విద్యార్థులకు కొలువులు

విశాలాంధ్ర –భీమవరం: ఏబీసీ పాండా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిం చిన ప్రాంగణ ఎంపికలో తమ విద్యార్థులు 13 మంది ఎంపిక

య్యారని డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల డాక్టర్ ఎం.అంజన్ కుమార్ తెలిపారు. ఏబీసీ పాండా సొల్యూషన్స్ సీఈఓ ఎ.ప్రియాంక పర్యవేక్షణలో శనివారం కళాశాలలో ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. డీఎన్నార్ విద్యా సంస్థల అధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, సెక్రటరీ కరస్పాండెంట్ గాదిరాజు బాబు, ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ రాంకిషోర్ విద్యార్థులను అభినందించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర–టి నరసాపురం: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మక్కినవారి గూడెం సొసైటీ కార్యదర్శి యువివి సత్యనారా యణ తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్ర మంలో భాగంగా శనివారం మక్కిన వారి గూడెం సహకార సంఘ

ప్రాంగణంలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్లాస్టిక్ను వినియోగించవద్దని ఆయన తెలిపారు. చెత్త వల్ల ఈగలు దోమలు చేరి అనారోగ్యం కలుగజేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఐ. ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర – ఆగిరిపల్లి : ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు ఎప్పుడు

పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. వారి సిబ్బందితో కలిసి ప్రజలకు పరిశుభ్రతపై, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కలిగించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడానికి ప్రజలంతా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం లిస్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమంలో భాగంగా శనివారం రాజమహేంద్రవరం లోని వై జంక్షన్ నుంచి సుబ్రహ్మణ్యం మైదానం వరకు జరిగిన 'ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం' ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.... ప్రతినెల ఒక్కో థీమ్ తో కార్యక్రమం ఎస్ ఎ ఎస్ ఎ కార్యక్రమాన్ని చేపడు తున్నామన్నారు. జులై నెలలో 'ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం' అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణానికి సంబంధించి జరిగే అనర్థాలు పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టినా, ప్లాస్టిక్ వినియోగాన్ని ఆశించిన మేర తగ్గించలేక పోతున్నామన్నారు. ఇకనైనా ఈ అంశంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు విజయ వంతమవుతుంద న్నారు చెప్పారు. ఇటీవల రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించిందని, ఈ అవార్డు మనకి రావడంతో మన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. స్వచ్ఛత విషయంలో ప్రమాణాలు మరింతగా పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి. రామలింగేశ్వర్ మాట్లాడుతూ...

ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వినియోగించ కుండా వెనక్కి తిరిగి ఇచ్చేస్తే వారికి నగరపాలక సంస్థ ప్రోత్సాహక బహుమతిని అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి. రామలింగేశ్వర్ ఆర్ ఎం సి ఆరోగ్యాధికారిణి డా వి. వినూత్న, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత

విశాలాంధ్ర : తాళ్లపూడి : పర్యావరణ విఘాతనికి అవకాశం కలిస్తున్న ప్లాస్టిక్‌ను నిషేధించాల్సిన ఆవశ్యకత ప్రజలందరి పైనా ఉందని తాళ్లపూడి ఎంపీడీఓ వేణు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి డీ.వీ.ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎస్. వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, అంగన్వాడి సిబ్బం దితో ర్యాలీ నిర్వహించారు. ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ఏ.ఈ ఎస్ కె. సుజ్జహన్, డిఆర్డిఏ ఏపీఎం ఎన్.మంగాయమ్మ, హౌసింగ్ ఇంచార్జ్ ఏ.ఈ ఎస్.కె. దాదా పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం సిటీ : గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ప్రజా అవసరాలను గాలికి వదిలేసిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 10వ డివిజన్ గాదాలమ్మా నగర్ మొదటి వీధిలో రూ. 24 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శనివారం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, విస్తీర్ణం పరంగా 10వ డివిజన్ నగరంలోనే పెద్దదన్నారు. అలాంటి డివిజన్‌ను గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్న సమయంలో ఏనాడూ ఆనాటి ప్రజా ప్రతినిధులు డివిజన్‌ను సందర్శించడం కానీ, అక్కడి ప్రజల అవసరాలు తెలుసుకోవడం కానీ చేయలేదన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యం ప్రజల్లోనే

ఉంటూ వారి అవసరాలు తీర్చ డానికి కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే నగరంలోని అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతో పాటు పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. 10వ డివిజన్‌లో ప్రస్తుతం గాదాలమ్మా నగర్ మొదటి వీధిలో రూ. 24 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. డివిజన్ ఇన్‌ఛార్జ్ చొప్పెర్ల వీరభద్రరావు, కూటమి నాయకులు వాసిరెడ్డి బాబి, మహ్మద్ ఖాన్, అప్పారావు, బాలు, శ్రీనివాస్, ఉమామహేశ్వరి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిర్మూలించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజా ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారిన ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఎంపీడీవో గెల్లా రాజ్ మనోహర్ తెలిపారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పలు శాఖల అధికారులతో సిబ్బందితో ప్లాస్టిక్ నివారణ పై స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని కార్యదర్శి అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి దానికి ప్రత్యాయంగా తయారు చేయబడి వస్తువులను మాత్రమే ఉపయోగించి తమ అవసరాలు తీర్చుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్లు వాడే ప్రతి షాపు యజమానిపై కేసులు నమోదు చేస్తామని ముందుగా ఫైన్ వేసి తర్వాత కేసులు పెడతామన్నారు. అందుకు సంబంధించి ఆయా షాపులు యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆర్. సుజాత, శానిటేషన్ కోఆర్డినేటర్ సిహెచ్ బాబురావు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ బంగారయ్య పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

'టిబి ముక్త్ అభియాన్'పై అవగాహన

విశాలాంధ్ర - కడియం : టీబీ అనుమానితులు వెంటనే కఫం పరీక్ష చేయించుకోవాలని కడియం, కడియపులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ మణిజ్యోత్స్న, డాక్టర్ జెస్సీ సుప్రియ పేర్కొన్నారు. శనివారం ఉదయం వేమగిరి, వీరవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో టిబి ముక్త అభియాన్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సచివాలయాల పరిధిలో మధుమేహంతో ఉన్నవారు, 60 సంవత్సరాల వయస్సు దాటిన వారు, మద్యపానం దూమ పానం అలవాటు ఉన్నవారు, పరిశ్రమలలో పనిచేసేవారు, వృద్ధాశ్రమాలలో ఉండేవారు, ఇతరులు కఫం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. టిబి సూపర్వైజర్ శేషు మాట్లాడుతూ టిబి అనుమానితులకు కఫం పరీక్ష, ఛాతీ ఎక్స్ రే టెస్టులు కడియం సామాజిక ఆసుపత్రిలో ఉచితంగా చేస్తారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రతినెల వ్యాధిగ్రస్తులు బ్యాంక్ ఖాతాలో వెయ్యి రూపాయలు జమ అవుతాయని చెప్పారు. ఎం ఎల్ హెచ్ పి లు తులసి, శ్రావణి, రీచ్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ వర్మ, సునీత, మల్లిక, అను, ప్రసన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా శనివారం స్థానిక చైతన్య పాఠశాల నుంచి స్థానిక బస్టాండ్ వరకు విద్యార్థినీ, విద్యార్థులు పర్యావరణాన్ని గురించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాల యాజమాన్యం వారి మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని లేనియెడల భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. అకాడమిక్ ఏజీఎం పార్థసారథి కోఆర్డినేటర్ శ్రీ రామారావు డీన్ డి వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యా ర్థులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-దేవరపల్లి: పర్యావరణాన్ని పరిరక్షించ వలసిన బాధ్యత అందరి పైన ఉందని దేవరపల్లి సొసైటీ సీఈవో కల్లూరి శ్రీనివాస్ శర్మ అన్నారు. దేవరపల్లిలో శనివారం దేవరపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై కరపత్రాలను అందజేశారు. సొసైటీ సీఈఓ కల్లూరి శ్రీనివాస్‌శర్మ మాట్లాడుతూశనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర మూడో శనివారం కావడంతో సొసైటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం సంపూర్ణ ఆరోగ్య సాధిద్దాం. నినాదంతో కరపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సొసైటీ పరిధిలో మొక్కలు నాటడం వాటిని సంరక్షించటం ట్రీ గార్డ్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిం దని సీడ్ బాల్ గానుగ, వ్యాపా, నేరేడు, సీతాఫలం మొదలగు విత్తనాలతో కలిపి మట్టితో బాల్ తయారుచేసి వ్యవసాయ యోగ్యం కానీ భూములు అయినా కాలువ గట్లు, ప్రదేశాల్లో ఈ సీడ్ బాల్ పెసరటం వల్ల దానిలోని విత్తనాలు మొలిసి ఆ చెట్లు ద్వారా ప్రాణవాయువు అంత వ్యాప్తి చెందటం వల్ల ఆరోగ్యవంతమైన జీవితం గడపడం జరుగుతుం దన్నారు. సొసైటీ పరిధిలో రైతులకు సకాలంలో రుణాలు అందించడం, సహకార సంఘం ద్వారా శుద్దినీరు అందించడం జరుగుతుందన్నారు. సొసైటీ సిబ్బంది గుద్ద వెంకటేశ్వరావు పసుపు లేటి రాధా కృష్ణ కుంజర్లరమేష్ కవల రమేష్ మణికంఠ రైతులు సుంకర సుబ్రహ్మణ్యం యాగంటి బుల్లబ్బాయి యాగంటి లక్ష్మణరావు గంగాధర్ నాయుడు, రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని దేవరపల్లి పంచాయితీ కార్యదర్శి ఎన్ రవి కిషోర్ పేర్కొన్నారు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం సందర్భంగా శనివారనాడు దేవరపల్లిలో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దేవరపల్లి పంచాయతీ ఏరియాలో ప్రతి ఇంటి వద్ద షాపుల వద్ద డస్ట్ బిన్నులు ఏర్పాటు చేశామని ఆ డస్ట్ బిన్నులలో వ్యర్ధాలను వేయాలని కోరారు. ఈ సందర్భంగా దేవరపల్లి ఎంపీపీ మిగిలిన పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ నిషేధం అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. పంచాయతీ బిల్ కలెక్టర్ ప్రసాద్ , ఎంపీపీ పాఠశాల హెచ్ఎం కే లక్ష్మి కుమారి ఉపాధ్యాయులు పి వెంకట్రావు వి ఉదయకుమార్ ఎన్ రవికుమార్ విజయలక్ష్మి పంచాయితీ సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలుపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - సీతానగరం: నేటి సమాజం లో అధిక సంఖ్యలో ప్రజలు సైబర్ నేరాల బారిన పడుతున్నారు అని ఎస్ఐ డి రామ్ కుమార్ అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే నష్టాలుపై అవగాహన సదస్సు ఎస్ఐరామ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో డిజిటల్ పేమెంట్లు పెరగడంతో పాటు సైబర్ నేరాలు అధికంగా జరుగుతు న్నాయన్నారు. విద్యార్థులు ఈ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు తమ బ్యాంకు వివరాలను అపరిచిత వ్యక్తులకు తెలియజేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీలతో రైతులకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - సీతానగరం: సొసైటీల ద్వారా రైతులకు ఆర్థిక బరోసా కల్పిస్తుందని రఘుదేవపురం సొసైటీ పర్సన్ ఇంచార్జి కె సుబ్బారావు అన్నారు. శనివారం మండలంలో గల మురుగుదొపురం గ్రామపంచాయతీ పరిధిలో నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇద్దరు రైతులకు 4.50 లక్షలు, రూ.5 లక్షల చెక్కులను సిఈ ఓ జి ప్రసాద్ ఆధ్వర్యంలో పర్సన్ ఇంచార్జి కె సుబ్బారావు అందచేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు విలేకరులతో మాట్లాడు తూ దశాబ్దాల కాలం నుంచి గ్రామీణ ప్రాంతాల రైతులకు సొసైటీల ద్వారా ఆర్థిక బరోసా కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కొన్ని కమిటీలను నియమించడం జరిగిందని త్వరలోనే మిగతా కమిటీలను నియమించడం జరుగుతుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీల వృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రర్ కృష్ణ మోహన్, ఏ శ్రీనివాస్, అనిల్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

వైద్యశాలకు పంపు, మోటారు బహుకరణ

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులోని స్థానిక గాంధీనగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామ హరిప్రసాద్ ఆర్థిక సహకారంతో మోనోబ్లాక్ మోటార్‌ను బహు కరించారు. గతంలో ఈ వైద్యశాలలో ఉన్న మోటారును దొంగలు తస్కరించడంతో వైద్య సిబ్బంది, రోగులు నీటి ఇబ్బందులకు గుర య్యారు. సమస్యను తెలుసుకున్న రోటరీ సభ్యులు ఆయుర్వేద వైద్యశాలకు విచ్చేస్తున్న ప్రజల సౌకర్యార్థం సుమారు రూ.11 వేలు విలువగల మోనోబ్లాక్ మోటార్‌ను బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ రొటరియన్స్ మీసాల శివరామ హరిప్రసాద్, సెక్రటరీ దారపురెడ్డి శ్రీరామ ప్రతాప్,ట్రెజరర్. గుంటిపల్లి సత్యసాయి, సీనియర్ రొటేరియన్స్ కొత్తపల్లి నాగేశ్వరరావు, ఆకుల రామచంద్రరావు, అడ్డాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

లారీ పక్కన పెట్టి చీపురు పట్టిన రక్షక భటులు

విశాలాంధ్ర - రాజానగరం : విధి నిర్వహణలో భాగంగా లాఠినే కాదు చీపురునైన పడతాం, తమ పరిసరాలు పరిశుభ్రం చేసుకుంటామని రాజానగరం రక్షక భటులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఏపీ ప్రభుత్వం తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేం దుకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ -ఆంధ్ర - స్వచ్ఛ దివస్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా మండల కేంద్రమైన రాజానగరం పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు, సిబ్బంది చీపుర్లు చేతబట్టి పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు. నిత్యం కేసులతో, ఈ సందర్భంగా ఎస్ఐ లు కె.వెంకట నాగార్జున, పి.నారాయణమ్మ విశాలాంధ్రతో మాట్లాడు తూ గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ప్రజలందరూ భాగస్వాములై తమ పరిసరాలను పారిశుధ్యం నుంచి పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు కలసి వర్సిటీ పరిసరాలు పరిశుభ్రం చేశారు.

కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు

విశాలాంధ్ర - గోపాలపురం : మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని మాజీ హోంమంత్రి తానేటి వనిత దుయ్యబట్టారు. శనివారం సాయంత్రం స్థానిక గోపాలపురంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు వెలగా శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు కూటమి ప్రభుత్వం యొక్క చేతగాని చర్యలను ఎండగట్టారు. =వైసీపీ నాయకులు ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, కూసం రామ్మోహన్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు కాకులుపాటి లలిత తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు : జేసీ

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : తూర్పు గోదావరి జిల్లాలో జూలై 20న నిర్వహించనున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్ష కోసం అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, ఏపీ ఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఉదయం షిఫ్ట్ 519 మంది అభ్యర్థులు , మధ్యాహ్నం షిఫ్ట్ 240 మంది అభ్యర్థులు, మొత్తం 759 అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. I-DZ (I-ON DIGITAL ZONE), లూథర్ గిరి, రాజ మహేంద్రవరం పరీక్షా కేంద్రంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ మరియు తగిన గుర్తింపు పత్రంతో పరీక్షకు కనీసం 45 నిమిషాల ముందే హాజరుకావాలని సూచించారు. పరీక్షల పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణ కోసం అధికారుల బాధ్యతలపై సూచనలు చెయ్యడం జరిగింది. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రిస్కింగ్, ఇతర భద్రతా ఏర్పాట్లు చెయ్యాల్సి, ఎట్టి పరిస్థితుల్లో ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించరాదని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ లు కలెక్షన్ కోసం కాలేజీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఏపీ ఈపిడిసిఎల్ నిరంతర విద్యుత్ సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్ర సూపరింటెండెంట్ ,సహాయక చీఫ్ సూపర్వైజర్లు పరీక్ష నిర్వహణ పర్యవేక్షణ, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి ఆయా రూట్ లలో బస్సులు ఏర్పాటు చేసి, పరీక్షా కేంద్రం వద్ద ఆర్టీసీ అధికారులు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఏపీపీఎస్సీ అధికారి ఎం. జగదీష్, మెడికల్ అధికారి టి. శ్రీనివాస్, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ జీ ఆర్. పాపారావు, స్టేషన్ ఇన్స్పెక్టర్ పీవీఎన్ స్వామి, సహాయ చీఫ్ సూపర్వైజర్ ఎస్.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజక వర్గంలోని విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. శనివారం పెదశంకర్లపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి ప్రసాద్, ప్రత్తిపాడు ఏడీఈ రాజశేఖర్, ప్రత్తిపాడు ఏఈ ఏ శ్రీను, ఏలేశ్వరం ఏ ఈ సూర్యనారాయణ, శంఖవరం, రౌతులపూడి ఏఈలు కూడా పాల్గొన్నారు. అలాగే మండలంలోని శాంతి ఆశ్రమం విద్యుత్ సబ్ స్టేషన్ మరియు గ్రామాల్లో ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, లో వోల్టేజీ, రైతులకు పొలాల్లో బోర్లు విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - కడియం : పర్యావరణానికి పెనుముప్పుగా మారిన నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారిణి శాంతామణి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను రూపొందించారు. అందులో భాగంగా కడియం మండలం వేమగిరి పంచాయతీ వద్ద శనివారం జరిగిన గ్రామసభలో డిపిఓ శాంతామణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి జీవో నెంబర్ 81 అమలు చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిం దన్నారు. అందువల్ల ప్లాస్టిక్ విక్రయాలు ఎక్కడ చేపట్టినా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్లాస్టిక్ విక్రయాలు చేపడితే ప్రభుత్వం నిర్ణయించిన జరిమానా చెల్లిం చాల్సి ఉంటుందని వ్యాపారులను హెచ్చరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్ల కార్డులు ప్రదర్శించి, నినాదాలు చేసారు. ప్రభుత్వం రూపొందించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె రమేష్, డిప్యూటీ ఎంపీడీవో ఎన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రూప్‌చంద్ పాల్గొన్నారు.

మణిదీప్‌వర్మకు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం సిటీ : జేఈఈ అడ్వాన్స్ ఓపెన్ కేటగిరిలో ఆలిండియా స్థాయిలో 386వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్‌లో 21వ ర్యాంకు సాధించిన ముదునూరి మణిదీప్ వర్మను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శనివారం అభినందించారు. మణిదీప్ వర్మ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గాదాలమ్మ నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి వర్మను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. మణిదీప్ వర్మ తల్లిదండ్రులు ముదునూరి శ్రీనివాసరాజు, మాధవీ యూస్సీలను అభినందించారు. భవిష్యత్‌లో వర్మ మరింత బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ముంబయి ఐఐటీలో సీఎస్ఈ సీటు సాధించడం, కంప్యూటర్ ఇంజనీర్ కావడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా మణిదీప్‌వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ చొప్పెల్ల వీరభద్రరావు, కూటమి నాయకులు వాసిరెడ్డి బాబి, మహ్మద్ ఖాన్, అప్పారావు, బాలు, శ్రీనివాస్, ఉమా మహేశ్వరి, బొర్రా చిన్ని, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండల పరిధిలోని దొంతికుర్రు గ్రామ పంచాయతీ శివారు సీతమ్మ చెరు వుకు చెందిన పాతాల శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.51 వేల చెక్కును ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల బుచ్చిబాబు తన క్యాంపు కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొంతికుర్రు గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యనమదల వెంకట రమణ, ఉపాధ్యక్షులు ముదే నాగముని పాల్గొన్నారు.

బ్యాంకుల జాతీయకరణ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : బ్యాంకుల జాతీయకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయం వీధిలో గల బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాకినాడ ప్రధాన శాఖ రైతులు, స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ నరసింహమూర్తి మాట్లాడుతూ బ్యాంకుల జాతీయాకరణ భారత ఆర్థిక వ్యవస్థలో ఒక మైలురాయిని, 1969 జూలై 19న 14 ప్రైవేట్ బ్యాంకులను జాతీయాకరించడంతో గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తరించాయన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈనెల జూన్ 1వ తేదీ నుండి జూలై 31 వరకూ రైతుకు అండగా నిలిచేందుకు రైతు మాసం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని అందులో భాగంగానే ఈరోజు రైతు దినోత్సవంగా మా బ్యాంకులో నిర్వహిస్తున్నామన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ముఖ్యంగా రైతులు బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవడం ఎంతో అవసరమని రుణ సదుపాయాలు, వ్యవసాయ బీమా, డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక క్రమశిక్షణ, రుణాల చెల్లింపులో వారు పాటిస్తున్న నిబద్ధత ప్రశంశనీయ మన్నారు. గత పదేళ్లుగా మహిళా సంఘాలు రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నా యని..నేడు బ్యాంకులు వారికి రుణాలను ఇచ్చేందుకు పోటీ పడుతునాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విద్యాసాగర్, ఇతర బ్యాంకు సిబ్బంది, రైతులు బివివి సత్య కుమార్, యు సాయి ప్రశాంత్, ఇతర రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గోదావరిలో యువకుడు గల్లంతు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఖమ్మం జిల్లా వెన్సూరు మండలం లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పాలమర్తి దినేష్ (22) గోదావరిలో గల్లంతైన ఘటన వాడపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...దినేష్ తన స్నేహితులతో కలిసి వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి 18 సాయంత్రం ఆత్రేయపురం చేరుకున్నాడు. అనంతరం 19 ఉదయం 5 గంటల ప్రాంతంలో వాడపల్లిలో గల గోదావరి తీరానికి వెళ్లాడు. అక్కడ నీటి ప్రవాహంలో దిగిన అతడు కొట్టుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. ఈ విషయమై దినేష్ అన్న పాలమర్తి శ్రీహరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్రేయపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గల్లంతైన యువకుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఘటనపై గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర- కొవ్వూరు : ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుటకు సిబ్బంది కృషి చేయాలని జిల్లా మెడికల్ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి తో పాటు పరిసరాలను ఆమె పర్యవేక్షణలో శుభ్రం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటు రోగాలను నివారించ వచ్చని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ దుర్గాప్రసాద్ వైద్యులు వైద్య సిబ్బంది ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE :: KAKINADA
G.O.P. No. 44 / 2025
(In the matter of Sale of Minor's Property by Guardian)
Between:
Reddypalli Venkata Girish, S/o. Satyanarayana, Business, D.No.30-4-12, Main line, Suryanarayana Puram, Kakinada, Kakinada District ...Petitioner
(Minor: Reddypalli Sri Raghuveer, S/o Reddypalli Venkata Girish, Hindu, aged 15 years, Student, D.No.30-4-12, Main line, Suryanarayana Puram, Kakinada, Kakinada District)
and
Nil ...Resondent
పై నెంబరు పిటీషన్‌లో పిటిషనర్ గారి కుమారుడు అయిన Reddypalli Sri Raghuveer మైనరు అయినందున పిటిషనర్ Reddypalli Venkata Girish గారు గార్డియన్ అయి ఉండి, సదరు మైనర్ను యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గృహము నిర్మించుట కొరకై ఏదైనా బ్యాంకులో గాని, ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తనఖా పెట్టుటకును అనుమతి ఇప్పించుటకు కొరకు పై కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెలిపిన ఆస్తి గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది. 30-07-2025 తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.
SCHEDULE: Previously in East Godavari District, Presently in Kakinada District, Kakinada urban mandal, Kakinada Registry, Kakinada Municipal Corporation, Kakinada, Pallamraju Nagar, Zone-B, Old ward No.2, Old Block No.70, Present Ward No.11, Present Block No.16, T.S.No.130/1A, 130/1C land got divided into house sites vide L.P.No.126/87 of DTCP, Hyderabad, Plot No.1 an extent of 330 Square Yards Southern side an extent of 213.13 Square Yards or 178.19 Square Meters of vacant site bounded by:
East: 32.0 feet or 9.75 Mts - Site in Plot No.9, Compound wall of house bearing D.No.16-23-1C, **West:** 32.0 feet or 9.75 Mts - 33 feet Layout Road, **North:** 60.0 feet or 18.28 Mts - Site in this plot belongs to Devisetti Gowri Shankar, **South:** 60.0 feet or 18.28 Mts - Site in Plot No.2, Compound wall of house bearing D.No.16-23-1E. Within the above boundaries, an extent of 213.13 Square Yards or 178.19 Square Meters of vacant site with all easementary rights etc.
K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, D.No.6-1-9/1, Dusarlapudivari Street, KAKINADA, Cell: 9866211196

ప్రజా భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నిషేధం

విశాలాంధ్ర - కరప : ప్రజల భాగస్వామ్యం తోనే ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేధించవచ్చని డిప్యూటీ ఎంపీడీవో స్వలాది వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. కరప గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని కరప గ్రామపంచాయతీ నుండి ప్రారంభించి ర్యాలీగా గ్రామంలోని నలువీదులు తిరుగుతూ ప్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యు నిర్మలాదేవి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - కరప : ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రభుత్వం తాత్కాలికంగా త్రిసభ్య కమిటీలను నియ మించింది. ఈ కమిటీలకు కరప మండలంలో శనివారం ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారాలు చేయించడం జరిగింది. కరప సొసైటీ అధ్యక్షులుగా సైనవరపు భవాని శంకర్, పెనుగుదురు సొసైటీ అధ్యక్షు లుగా రెడ్డిపల్లి నారాయణరావు, వేములవాడ సొసైటీ అధ్యక్షులుగా దూడల నాయుడు, కూరాడ సొసైటీ అధ్యక్షులుగా వెలుగుబంట్ల సూరిబాబు, జడ్వావరం సొసైటీ అధ్యక్షులుగా గంటా వీరన్న చౌదరిలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘాలు బలోపేతం కావాలని, రైతులు తక్కువ వడ్డీకి రుణాలను స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందించి రైతులను ఆదుకొనుటకు ఉపయోగపడతాయని నానాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెర్ల వీరయ్య చౌదరి, చుండ్రు వెంకన్న రావు, బోండా సూర్యారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, బండారు మురళి, నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పిజి సత్యనారాయణ, కోటగిరి మహేంద్ర బాబు, భోగి రెడ్డి గంగాధర్, భోగి రెడ్డి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కే చంద్రరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమము"లో గండేపల్లి మండలం నందు "ప్లాస్టిక్ రహిత ప్రపంచం ఆరోగ్యకర ప్రపంచం" అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను వివరించి ప్లాస్టిక్ వాడకాన్ని నివారించవలసినదిగా సూచించారు. డిప్యూటీ ఎంపిడిఒ, ఐవిఎస్ శ్రీనివాస్, మండల విద్యా శాఖ అధికారి ఖ హున్య నాయక్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఇాూ ఎం రామకృష్ణం రాజు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : వనమాడి

విశాలాంధ్ర - కాకినాడ : అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్థానిక 36వ డివిజన్ నందు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించారు. కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తుందని, ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్లారి శ్రీనివాస్, ఆకెళ్ళ ప్రసాద్, నల్లూరి తులసి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, చాట్ల వీరబాబు, చీకట్ల వాసు, సత్యంశెట్టి రాజేష్, ఉప్పులూరి వీరభద్రరావు, పొట్నూరి ధనలక్ష్మి, దారపు శ్రీను, పాపా రెడ్డి, పెమ్మాడి సాయి ప్రసన్న, అట్ల మధుశ్రీ, కర్రీ మహేష్, సరగడ గృహలక్ష్మి, లంక వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ చింతా పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లికి పోటెత్తిన భక్త జనం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించేందుకు తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. గోవింద నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. సుప్రభాత సేవతో స్వామివారి దర్శనం ప్రారంభమై, సాయంత్రం వరకు దాదాపు 70 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వయంగా ఆలయానికి వచ్చి భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యే బండారుతో పాటు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో కెఎస్ఎస్ వెంకట రామన్, ముదునూరి వెంకటరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని శనివారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు దంపతులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఘన స్వాగతం పలికారుఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం, తమలంపూడి రామకృష్ణ రెడ్డి, ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, రాష్ట్ర యువమోర్చ అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెం మండలం కేతరాజుపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని స్కూలు పిల్లలతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ విధ్వంసం, అరాచక పాలన వల్ల అధోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి పాలన చక్కదిద్ది, ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు జరుగుతుందన్నారు. ఈ విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలకృషి చేస్తుందన్నారు. పల్లెల్లో ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలతో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతున్న సందర్భంలో నంబుల సత్యదుర్గాలక్ష్మి అనే గృహిణి తనకు నలుగురు పిల్లలు ఉన్నారని వారందరికీ తల్లికి వందనం నగదు జమైందని తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేయడం విశేషం.

ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం



విశాలాంధ్ర - గండేపల్లి : ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో శనివారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పామ్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో గ్రామం లోని రైతులకు పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, సొసైటీ చైర్మన్ కందుల బాబ్జి, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ DGM AS ప్రకాష్, ఉద్యానశాఖ అధికారి శ్రీవల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సంఖ్యలో పామ్ ఆయిల్ పంట సాగు చేసే నియోజకవర్గంలో జగ్గంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉంటుందని, ఇక్కడి రైతులు పామ్ ఆయిల్ సాగులో చాలా అనుభవం కలిగిన వారిని తెలిపారు. మిగిలిన రైతులు కూడా పామ్ ఆయిల్ సాగు చేస్తూ మంచి ఆదాయం పొందాలని ఆకాం క్షించారు. పామ్ ఆయిల్ పంట రైతులకు మంచి పలశయం ఇచ్చే పంట అని, పెద్దాపురం ఫ్యాక్టరీ పరిధిలో రైతులు అందరూ మంచి సదుపాయాలు పొందు తున్నారని చెప్పారు. పతంజలి యాజమాన్యం ఎల్లప్పుడూ రైతు శ్రేయస్సునే కోరు కుంటుందని, రైతులకు సేవ చేయటంలో లాభాపేక్షకు పోకుండా ఎన్నో నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగు తోందని తెలియజేశారు. మండల ఉద్యాన అధికారిని శ్రీవల్లి మాట్లాడుతూ దేశంలో పామ్ ఆయిల్ సాగులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుందని, ఈ పంట వల్ల చాలా మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు. దేశంలో పామాయిల్ వినియోగంలో పోలిస్తే పండించే పంట 25%కు మించలేదని అందువలన పామ్ ఆయిల్ పంట అవసరం దేశానికి ఎక్కువగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ వీర్రాజు, క్లస్టర్ ఇంఛార్జ్ గణేష్, బాలాజీ, ఫీల్డ్ సూపర్వైజర్ ఎస్‌వి మణికుమార్, దుర్గప్రసాద్ అధిక సంఖ్యలో పామ్ ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

నూతన ఆటోస్టాండ్ నిర్మాణానికి చర్యలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మున్సిపల్ కమిషనర్ వి నిర్మల కుమార్, అమలాపురం టౌన్ సంబంధించిన ఆటో కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఉదయం 10 గంటలకు కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యంగా అమలాపురం పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, టౌన్ డెవలప్మెంట్, అత్యవసర పరిస్థితుల్లో ఆటో కార్మికులను పిలిస్తే సహకరించాలని, కొద్దిరోజుల తర్వాత, ఆటో కార్మికులకు స్థల సేకరణ పరిశీలించి నూతన ఆటో స్టాండ్లను ప్రారంభించేందుకు ఈ సమావేశంలో సూచించగా యూనియన్ కమిటీ వారు అందరూ, అధికారులు చెప్పే విధంగా మున్సిపల్ పోలీస్ చెప్పే విధంగా మన యూనియన్లన్నీ ట్రాఫిక్ అంతరాయం కాకుండా వారు చెప్పే అడుగుజాడల్లో డెవలప్మెంట్‌కి మనం సహకరించాలని యూనియన్ కార్మికులందరూ మున్సిపల్ కమిషనర్‌కి మాట ఇవ్వడం జరిగింది. తదుపరి యూనియన్ ఆఫీస్‌కి స్థల సేకరణ మేడే రోజున స్థానిక ఎమ్మెల్యే అయితబత్తుల ఆనంద్‌రావుకి తెలియజేయగా కమీషనర్‌కి ముందుకు కూడా ఆ రెప్రజెంటేషన్ చెప్పడం జరిగింది. ఎమ్మెల్యేతో మాట్లాడి స్టాండ్లకు, యూనియన్ ఆఫీసుకు స్థల సేకరణకు సహకరిస్తానని మా ఆటో యూనియన్ల నాయకులకు కమిషనర్ మాట ఇవ్వడం జరిగింది. అందరూ కమిషనర్‌కి అభినందనలు తెలుపుతూ వారికి ముందుగా పుష్పగుచ్చాలు ఇచ్చే అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆంధ్రా ఆటోవాలా యూనియన్ అధ్యక్షులు వాసం శెట్టి సత్తిరాజు, ప్రధాన కార్యదర్శి ఊటాల వెంకటేష్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, బొలిశెట్టి శంకర్, బొక్కా నాని, బొమ్మ పనింద్ర రాయుడు ప్రసాద్, కాశి కరుణాకర్, రావూరి రాంబాబు, నెల్లి వెంకటేశ్వ రరావు, వాసం చిట్టి శ్రీనివాసరావు, దొమ్మేటి రామ కృష్ణ, కామ్రేడ్ చంద్రరావు, మట్టపత్ నారాయణ, మరియు సుమారు 75 మంది కార్మికులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-గండేపల్లి/జగ్గంపేట : జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తుమ్మలపల్లి రమేష్ జన్మదిన పురస్కరించుకుని శనివారం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలోని రమేష్ స్వగృహం నందు ఈ జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తల మధ్య భారీ కేకులను కట్ చేసి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి జనసేన పార్టీ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తుమ్మలపల్లి శేఖర్, రమేష్, చందు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై తుమ్మలపల్లి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తుమ్మలపల్లి రమేష్ రామచంద్రపురం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు శుభకార్యాలకు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ టీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ దృశ్యమాలిక

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : ఎంపీ

విశాలాంధ్ర - కాకినాడ : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ పట్ల మత్స్య కారులకు ఎనలేని ఆదరణ ఉందని, కాకినాడ జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. తొండంగి మండలంలో మత్స్యకార గ్రామమైన ఎల్లయ్య పేటలో సామాజిక భవనానికి ఎంపీలాడ్స్ నిధులు రూ.40 లక్షలు కేటాయించిన సందర్భంగా మత్స్యకార సంఘాల నాయకులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య కారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకార కుటుంబాలకు ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం కింద కుటుంబానికి రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. కాకినాడ జిల్లాలో అర్హత కల్గిన 24,769 మంది లబ్ధిదారులకు రూ.20 వేల చొప్పున 49.53 కోట్లు అందించామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కోతకు గురవుతున్న ఉప్పాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు శాశ్వత ప్రాతిపదికన రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసిం దన్నారు.

ఎరువుల అక్రమ రవాణా అరికట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర- ఏలూరు: జిల్లాలోని రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చూడాలని, అదేసమయంలో ఎరువుల అక్రమ రవాణా ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్లను పరిశీలిం చారు. ఎరువులు అమ్మే విధానంను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో రైతాంగానికి సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు. మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగ కుండా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.నకిలీ ఎరువులు, పురుగు మందులుపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మే వారిపై, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువుల పంపిణీని ఆధార్ అనుసంధానం ద్వారా, ఈ-పాస్ ద్వారా పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు. వ్యవసాయాధికారులు ఎరువులు దుకాణాలు, గోడౌన్లపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, ఎరువుల అక్రమ రవాణా జరగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. పురుగు మందులు అమ్మే సమయంలో రైతుల పూర్తి వివరాలు తీసుకోవాలని, పురుగుమందులు ఇతర అవసరాలకు వినియోగించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల న్నారు. వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

పాలకుల వినాశకర విధానాలపై పోరాటం : మన్నవ

విశాలాంధ్ర - వేలేరుపాడు: పాలకుల వినాశకర విధానాలు పోరాటాలు చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. మండలంలోని ఉదయ్ నగర్ లో రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహిం చారు. తొలుత చింతలపూడి మండలంలో నిర్వహించిన జిల్లా మహాసభలు జయప్రదం చేసిన కార్యకర్తలకు, మండలం నుండి వెళ్లి ప్రత్యేక అలంకరణగా నిలిచిన డబ్బు కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం మారినా పాలకులు మాత్రం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దు పోకడలతో ప్రజా వ్యతిరేక విధానాలతో పేద కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రచార అర్భటాలతో పాలన సాగించటం సిగ్గుచేటన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన ఎన్నికల హామీలను అమలు చేయలేదన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని భవిష్యత్తులో వాటిపై మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. పోలవరం నిర్వాసితు లకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో త్వరితగతిన పునరవాసం కల్పించి ప్యాకేజీలు అందించాలన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వ్యవసాయానికి పెద్దవాగు ప్రాజెక్ట్ ఎంతో ముఖ్యమైనదని వెంటనే దాన్ని మరమ్మతులు చేపట్టాలన్నారు. లేకుంటే పంటల చివరి దశలో నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గిరిజనులు తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన పట్టించుకోవటం కరువైందన్నారు. వెంటనే పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. ఆగస్టు 23, 24, 25 తేదీల్లో ఒంగోలు నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వేలేరుపాడు, చింతలపూడి మండల కార్యదర్శులు బాడిశ రాము, తొర్లపాటి బాబు, నాయకులు సన్నేపల్లి సాయిబాబు, మడివి కామయ్య, బంధం అర్జున్, కరటం సీతామహాలక్ష్మి, కరటం వెంకటేశ్వర్లు, కంగాల గంగరాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం..పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం : మంత్రి

విశాలాంధ్ర- పెరవలి : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకి పెట్టుబడి అని మంత్రి దుర్గేష్ అన్నారు. శనివారం మండలంలో గల కానూరు గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రం నిరవహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత అని వాటి స్థానంలో గుడ్డ సంచులను వినియోగించాలని ఇంట్లోని చెత్తా చెదారాన్ని బయట వేసే క్రమంలో భూమిలో కరగని ప్లాస్టిక్‌ను వేరు చేయా లన్నారు. స్వచ్ఛాంధ్ర వైపు అడుగులు వేద్దామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆరోగ్యకర జీవన విధానానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న నేపథ్యంలో జులై నెల 3వ శనివారం ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని తెలుపుతూ ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేద్దామన్న నినాదంతో కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈసందర్భంగా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం

కానూరు గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ కానూరు కూడలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మానవహారం నిర్వహించారు. చెత్త నిర్వహణను కట్టుదిట్టంగా నిర్వహించి పర్యావరణాన్ని కాపాడతామని, పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ ను వినియోగించమని, ప్రతిరోజూ స్వచ్ఛత కోసం కొంత సమయం కేటాయిస్తామని మంత్రి దుర్గేష్ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు బాధ్యతగా పర్యావరణ రక్షణకు నడుంబిగించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలు, అధికారులతో కలిసి పలు స్లోగన్స్ చేశారు. ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ సంచులు, వస్తువులకు బదులు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సారథ్యంలో స్వచ్ఛాంధ్ర, ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిరంతరంగా అమలు చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో భాగంగా నిడదవోలు నియోజకవర్గంలోని 211 అంగన్వాడి కేంద్రాలకు గాను సొంత అంగన్వాడీ భవనాలను కలిగిన 131 అంగన్ వాడీ కేంద్రాలను సాక్షం అంగ్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ కావడంతో ఆయా కేంద్రాలకు టీవీలు, వాటర్ ఫిల్టర్ లు, క్రీడా వస్తువులు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, డివిజనల్ పంచాయతీ అధికారి వై. అమ్మాజీ, ఎంపీడీవో కె. ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, మండల తహసిల్దార్ కే నిరంజన్, సిడిపిఓ ఎం ఆసా రోహిణి, నాయకులు పిప్పర రవి, వాకలపూడి వీర్రాజు, ముల్లపూడి రాజేంద్రప్రసాద్, కోలా సీతయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారం

విశాలాంధ్ర, ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురంలో డ్రైనేజీ సమస్యను అధికారులు శనివారం పరిష్కరించారు. డ్రైనేజీ పూడిపోవడంతో మురుగు నీరు రోడ్డు మీదకు చేరుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతో ఈ సమస్య సీపీఐ ద్వారకాతిరుమల మండల కార్యదర్శి గోలిమే బాల యేసు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై బాలయేసు ఆధ్వర్యంలో పెండ్లి నాగభూషణం కలెక్టర్‌కు గత నెల 23న ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఈనెల 19న డ్రైనేజీ పూడిక తీయించి ఈ సమస్యను పరిష్కరించారు. దీంతో భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారకాతిరుమల మండల కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కమిటీ సభ్యులు, ఎడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, ఎడవల్లి లక్ష్మి, పాల్గొన్నారు.